





**Published by:**

**Mula Subrahmanyam**

**Subrahmanyam.mula@gmail.com**

మూడేళ్ళ క్రిందట ప్రచురణకోసం ఒక కవిత పంపిస్తూ, మూలా సుబ్రహ్మణ్యం 'ఇప్పుడే కొత్తగా కవితలు వ్రాయడం మొదలు పెట్టాను" అన్నప్పుడు నమ్మబుద్ధి కాలేదు. అంత మెచ్యూరిటీ కనిపించింది ఆ భావాల్లో.

గత మూడు , నాలుగు సంవత్సరాలుగానే కవిత్వం వ్రాస్తున్న యువ కవి మూలా సుబ్రహ్మణ్యం గారి కవితా సంకలనం ఈ 'ఏటి ఒడ్డున'. వీరి కవితలో ప్రత్యేకత కుప్తత, సాంద్రత, గాఢత.. అతి చిన్నపదాలతో అతి కొద్ది వాక్యాలలో అనంతమైన భావాన్ని ఆవిష్కరించడం ఈయనకి బాగా పట్టుబడిన శైలి.

*"పెదాల గులక రాళ్ళపై*
*గలగలా పారుతున్న*
*చిరునవ్వుల వాగులు*
*ఇంకాస్త మీదకెళితే*
*కళ్ళల్లోంచి జారుతున్న*
*కన్నీటి జలపాతాలు*
*దారి పొడవునా*
*ఎగుడు దిగుళ్ళే"*

ఆలోచించినకొద్దీ కొత్త అర్థాలు స్ఫురింపచేసి, ఇంకా ఇంకా ఆలోచింపచేసే వాక్యాలకివి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే..

*" .........*
*అస్తమిస్తున్న సూర్యుడి నుంచి*
*ఆలయంలోని చిన్ని దీపం*
*అంపశయ్యపై ఆదర్శమూర్తినుంచి*
*ఉయ్యాలలోని ఆశారూపం*
*ఒకరి చేతిలోని వెలిగే జ్యోతి*
*మరొకరందుకొనక తప్పదు"*

అంపశయ్య, ఉయ్యాల పోలిక గమనించండి.. అస్తమిస్తున్న సూర్యుడినీ, ఆలయంలోని దీపాన్నీ గుర్తు తెచ్చుకోండి.. ఎంత చక్కటి పదచిత్రాలు.. వాటిలో ఒదిగిన ఎంత గాఢమైన భావ సంపద..!

కవితాప్రియులంతా తప్పక చదవాల్సిన పుస్తకం. విన్నకోట రవిశంకర్ గారు దీనికి ముందు మాట రాశారు.




భర్తృహరి అనగానే చిన్నప్పుడు స్కూలు పుస్తకంలో చదువుకున్న సుభాషితాలు గుర్తు రావడం అతి సహజం. ఐతే ఆయన కేవలం నీతిశతకమే కాకుండా మరో రెండు శతకాలు కూడా వ్రాసాడని, అందులో ఒకటి శృంగార శతకమనీ చాలా మందికి తెలియక పోవచ్చు. ఆయన ఈ శృంగార శతకం వ్రాయడం వెనుక ఒక ఆసక్తికరమైన కథ కూడా వుందని తెలియచేస్తూ , సంస్కృతంలో రచించబడిన ఆ శృంగార శతకాన్ని తెలుగులోకి అనువదించారు డాక్టర్ పెమ్మరాజు వేణుగోపాలరావు గారు. స్వతహాగా ఫిజిక్స్ ప్రొఫెసర్ ఐనా డాక్టర్ రావుగారికి గల సాహిత్యాభిలాష, సాహిత్య ప్రవేశం గురించి తెలుగువారందరికీ తెలుసు. ఈ శృంగార భర్తృహరి గ్రంధాన్ని సరళమైన , అందమైన తెలుగులో అటు పద్యాల చందస్సు చట్రంలోనూ బిగించకుండా, ఇటు పూర్తి వచనంలానూ కాకుండా మధ్యే మార్గంగా అందమైన పద చిత్రాలతో మూలభావానికి భంగం రాకుండా అతి చక్కగా మన ముందుకి తెచ్చారు డాక్టర్ రావు గారు.

*"వయ్యారముగ నడుగులేయుచు*
*కనుబొమల నీటుగ తిప్పుచు*
*వాలుకంట వీక్షించు చూపులు*
*నెయ్యమొలుకు తియ్యని మాటలు*
*సిగ్గులొలికించు చిరునవ్వులు*
*భామలకు శృంగార భూషణములు*
*పురుషుల చెరబట్టు ఆయుధములు"*

ఇలా జాలు వారిన ఈ అనువాద కవితా కదంబానికి బాపు చిత్రీకరించిన ముఖచిత్రం మరింత వన్నె తెచ్చింది.

Published by
Vanguri Foundation
America Inc.
PO Box 1948, Stafford
TX 77497 , USA
rvanguri@wt.net
ISBN : 1-892408-17-1

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు , తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్య వలసిందిగా 'కౌముది' విజ్ఞప్తి చేస్తోంది.

Editor
KOUMUDI(Web Monthly)
4251 Escudo Ct
Dublin, CA 94568,USA